సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతం
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,7 నవంబర్ 2024 8 పేజీలు

## క్రియాశీల సభ్యత్వం తీసుకున్న
# బిజెపి రాష్ట్ర నేత గారపాటి చౌదరి

**– ఏలూరు జిల్లాలో లక్ష దాటిన బిజెపి సభ్యత్వాలు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** బిజెపిని బలోపేతం చేసే దిశగా సాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగాజిల్లా బిజెపిపార్టీ కార్యాలయంలో బుధవారం దెందులూరు మండల బిజెపి అధ్యక్షులు మందూరి బుజ్జిగోపాల్ చేతులమీదుగా బిజెపి క్రియాశీల సభ్యత్వాన్ని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అందుకున్నారు. జిల్లాలో బిజెపి సభ్యత్వ నమోదు చాలా చురుగ్గా సాగుతోంది అని బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ అన్నారు. జిల్లాలో ఇప్పటికి ఒకలక్ష ఏడు వేల మంది బిజెపి సభ్యత్వాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్,ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ కృష్ణప్రసాద్,జిల్లాప్రధాన కార్యదర్శిలు కోటప్రోలు కృష్ణ, నగరపాటి సత్యనారాయణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు అడపాశోభరాణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కొరకు
# అభయ యాప్

**- మహిళా సేఫ్టీలోగో ఆవిష్కరించిన ఐజి,కలెక్టర్,ఎస్‌పి,జెసి**








**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు బుధవారం ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ అభయ మహిళా సేఫ్టీలోగో ఆవిష్కరణ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఏలూరు రేంజ్ ఐజి జివి.జి అశోక్ కుమార్,జిల్లా కలెక్టర్ వెట్రీసెల్వి,జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా హాజరైన ఐజి జివి జి.అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అభయ మహిళా సేఫ్టీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల జిల్లా ఎస్పీని అభినందించారు. పోలీసు వ్యవస్థలో 30శాతం మహిళా పోలీస్ సిబ్బంది పని చేస్తున్నట్టు మహిళా సేఫ్టీ లో మహిళా పోలీసులు గ్రామ మహిళల సంరక్షణ కార్యదర్శిలు అందరూ గస్తీలు నిర్వహిస్తూ కాలేజీల వద్ద హాస్టల్స్ వద్ద బస్టాండ్ వద్ద ఆకతాయిల వేధింపులు గురి చేసేటటు వంటి ప్రదేశాలలో గస్తీ తిరుగుతూ అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలన కొరకు పాటుపడాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి మాట్లాడుతూ జిల్లాలో అభయ యాప్‌ను ప్రవేశ పెట్టిన జిల్లా ఎస్పీని అభినందించి పోలీస్ డిపార్ట్మెంట్లకు అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి మాట్లాడుతూ మహిళలు అనిరంగాలలో ముందంజలో ఉండాలని మనము కళ్ళు మూసుకుని నర్సును, టీచరు,పోలీసులను ఊహించుకుంటే మన కళ్ళ ఎదుట వారు నిర్వహించే ఉద్యోగ నిర్వహణను మనకు కనిపిస్తుందని అన్నారు.జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ జిల్లాలో అసలైన హీరోలు ఎవరంటే మీరే అని సంబోధిస్తూ భారతదేశంలో ముందుగా ఐపీఎస్ ఉద్యోగానికి ఎంపిక కాబడిన అధికారిని ఎవరని పోలీస్ సిబ్బందిని అడగగా కిరణ్ బేడీ ఐపీఎస్ వారి పేరు తెలియచేయగా,మహిళ అయ్యుండి ఎవరూ ఎంచుకున్నటు వంటి ఐపీఎస్ ఉద్యోగాన్ని ఆమె ఎంచుకొని ప్రజలకు మెరుగైన సేవలను అందించడం వలన కిరణ్ బేడీ పేరు ఇప్పటికీ చిరస్థాయిగా ఉన్నట్లు తెలిపారు. మహిళల భద్రత సేఫ్టీ కొరకు ఈ అభయ యాప్ ముఖ్య ఉద్దేశమని,ఏలూరు జిల్లాలో మహిళల భద్రత కొరకు ప్రత్యేకమైన ఫోన్ నెంబర్ 9550351100 ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు,డిఎస్పీ డి శ్రావణ కుమార్, ఏఆర్‌ఆర్ఐ పవన్ కుమార్,వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,ఇన్స్పెక్టర్ వైవి రమణ,3టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం సుబ్బారావు, కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ బి రవి కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు,మహిళా ఎస్సై కాంతిప్రియ మౌనిక నాగ కళ్యాణి పోలీస్ సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల పక్షాన పోరాడుతాం.. కేసులకు భయపడవద్దు..

**- పవణ్ కళ్యాణ్ వ్యాఖ్యలపై చంద్రబాబు స్పందించాలి**
**- వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద రాజు**

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడుతామని పశ్చిమ గోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజుప్రకటించారు. తాడేపల్లి గూడెం పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం సాయంత్రం పార్టీ కార్యకర్తల నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం జరిగింది. గతంలో ఉన్న కమిటీలు అన్నిటిని రద్దుచేయడం జరిగిందని, జిల్లా, నియోజక వర్గ, మండల, గ్రామస్థాయి వరకు పార్టీ పరంగా సమన్వయ కమిటీలను

- తరువాయి 2లో..

# వయో వృద్ధులకు జిల్లా యంత్రాంగం బాసట

**– జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే రామాంజనేయులు**





**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక బ్యాంక్ కాలనీలోని శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతిక సమితి భవనం నందు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధులు వేడుకలు–2024 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తల్లిదండ్రుల వృద్ధుల పోషణ, సంక్షేమ నియమావళి పై అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు జ్యోతిని ప్రకాశింపజేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తన సందేశాన్ని ప్రారంభిస్తూ వయోవృద్ధు లందరికీ నాసాష్టాంగ నమస్కారాలు అంటూ ప్రారంభించారు. నేను,వృద్ధులు – తల్లి దండ్రులు పక్షపాతినని వారి యెడల ప్రేమాభిమానాలు కలిగి బాధ్యతగా మెలగాలన్నారు. ఇంటిలోని పెద్దవారిని భారంగా భావించకుండా,మనకువారు గౌరవంగా,అండగాఉన్నారన్న భావంతో ఉండాలన్నారు. వృద్ధులకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా నిలుస్తానని, ప్రతి సోమవారం మీకోసం కార్యక్రమం లో వృద్ధుల ద్వారా అందే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేకశ్రద్ధవహించడం జరుగుచున్నదన్నారు. శాసనసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ పెద్ద వాళ్ళు ఉంటే వారికి అడ్డం అనే దురదృష్టకరమైన సంస్కృతి నేడు కనిపిస్తుందన్నారు. బిడ్డలను పెంచి ప్రయోజకులను చేసిన తర్వాత ఆ తల్లిదండ్రులే ఆ బిడ్డలవద్దనిరాధారణకు గురికావడం ఎంతో బాధను కలిగిస్తుందన్నారు. నేడో,రేపో ప్రతి ఒక్కరూ ఆ దశకు వెళ్లేవారేనని, ఈ విషయాన్ని ముందుగానే గ్రహించి వారి పట్ల ఆదరణ చూపాలని హితువు పలికారు. పెద్దవారిని ఎక్కడైనా ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని సభా ముఖంగా జిల్లా కలెక్టర్‌ను కోరారు.చివరిగాకొంతమంది వయో వృద్ధులను జిల్లా కలెక్టర్ నాగరాణి, శాసనసభ్యులు రామాంజనేయులు పూలమాలలు వేసి, శాలువాలను కప్పి,మెమొంటోలతో సత్కరించారు.కార్యక్రమం ప్రాంగణంలో ఒమిక్స్

- తరువాయి 2లో..

# 26న సిపిఐ 100వ వార్షికోత్సవ సభలు నిర్వహించాలి

**– సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ**




**ఏలూరు,మేజర్‌న్యూస్:** 100వ పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 26న పార్టీ ఉన్న ప్రతి ప్రాంతంలో పెద్ద ఎత్తున పార్టీ పతాకాలు ఆవిష్కరణ సభలు సమావేశాలు జరపాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఏలూరు జిల్లా ఇన్చార్జి అక్కినేని వనజ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం నాడు ఏలూరు స్ఫూర్తి భవనంలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యవర్గము మరియు జిల్లా సమితి సమావేశం ఎండి మున్నీరు అధ్యక్షతన జరిగింది. 1925 డిసెంబర్ 26న భారతదేశంలో ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ గత 99 సంవత్సరాలుగా దేశంలో స్వతంత్ర ఉద్యమంలో స్వతంత్ర అనంతరం దేశ ప్రజల కోసం పీడిత తాడిత పేద ప్రజల కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ఉందని కమ్యూనిస్టు పార్టీ చరిత్రను పార్టీ శ్రేణులు ప్రజలకు పార్టీ పుట్టినరోజు సందర్భంగా వివరించాలని ఆమె కోరారు. సమావేశంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు.సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య కార్యకలాపాల రిపోర్టును సమర్పించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు ఇటీవల మరణించిన సీతారాం ఏచూరి ప్రొఫెసర్ సాయిబాబా సిపిఐ జిల్లా నాయకులు బత్తుల వెంకటేశ్వరరావు తదితరులు మృతికి సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా సమావేశం సంతాపం తెలిపింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పులూరి హేమ శంకర్ కారం దారయ్య సన్నేపల్లి సాయిబాబు బాడిస రాము ఎం వెంకటాచారి జమ్మి శ్రీనివాస్ కంచర్ల గురవయ్య పుప్పాల కన్నబాబు జెవి రమణ రాజు కొండేటి బేబీ ప్రజాసంఘాల బాధ్యులు రాయంకుల లక్ష్మణరావు కంకిపాటి బుచ్చిబాబు వి శ్యామల చాట్ల పుల్లారావు బి.ఎన్.సాగర్ తదితరులు మాట్లాడారు.

## ఫీషర్‌మెన్ సొసైటి ఎన్నికలు ఏకగ్రీవం

పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండల పరిధిలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఫీషరీష్ అధికారి కె.కరుణాకరరావు సూచనలమేరకుమండలంలోని కట్టమూరు, వాలుతిమ్మాపురం మత్స్యకార సొసైటీలకు ఎన్నికల అధికారుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. కట్టమూరు మత్స్య సహకార సంఘం అధ్యక్షులుగా కాదా సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా బల్ల పెద్దరాజు, సెక్రటరీగా పెంకే అప్పారావు, వాలుతిమ్మాపురం మత్స్య సహకార సంఘం అధ్యక్షులుగా రేలంగి నానిబాబు, ఉపధ్యక్షులుగా ఉరదాసు చల్లారావు, సెక్రటరీగా బూసి సూర్యచంద్రులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా జి.గోపి(ఎఫ్.డి.ఓ తాళ్ళరేవు), కె.శ్రీరామకృష్ణ (ఎఫ్.డి.ఓ,ఉప్పాడ)లు వ్యవహరిం చారు. ఈఎన్నికలలో మత్స్య సహకార సంఘ సభ్యులు, మత్స్య శాఖ సిబ్బంది పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్‌పై విద్యార్ధులకు అవగాహన

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : జిల్లా ఎస్.పి. విక్రాంత్ పాటిల్, డి.ఎస్.పి. శ్రీహరిరాజు ఆదేశాల మేరకు పెద్దాపురం ఎస్సై వి.మౌనిక బుధవారం పెద్దాపురం పట్టణంలోని పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు తదితర ప్రాంతాలలో తిరుగుతూ ఈవ్ టీజింగ్‌పై మహిళలకు, విద్యార్ధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్ధులకు ఏ విధమైన సహకారం కావలసిన డయల్ 112 / 100 నెంబరుకు కాల్ చేయాలని ఏ సమయంలోనైనా, ఏ ప్రాంతంలో అయినా, ఈ నెంబర్లకు ఫోన్ చేసిన వెంటనే పోలీస్ సహకారం పొందవచ్చునని ఎస్సై మౌనిక తెలిపారు. అలాగే పాఠశాల విద్యార్ధులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఫోక్సో చట్టాలు, రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రెడ్డి, విద్యార్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికై రీ సర్వే గ్రామ సభలు

**పెద్దాపురం, మేజర్ న్యూస్** : భూ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, టిడిపి నాయకులు కొమ్మిరెడ్డి బుజ్జి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తుందని, రైతులందరూ ఈ గ్రామ సభలలో పాల్గొని, భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ కాంతారావు, మండల సర్వేయర్ సామోరులు మాట్లాడుతూ తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ ఆదేశాల మేరకు, రీ సర్వే ప్రాజె క్ట్‌లో భాగంగా సర్వే పూర్తి అయిన గ్రామాలలో ఈ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, రైతులు అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరారు. ఈ గ్రామ సభకు ఒక అర్జీ వచ్చినట్లు సర్వేయర్ సామోరు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకు లు గోపు చంద్రశేఖరరావు, జనసేన నాయకులు కొమ్మిరెడ్డి బాబ్జీ, గ్రామ టిడిపి అధ్యక్షులు బొంగులూరి శ్రీనివాసరావు, కూటమి నాయకులు, వీఆర్వో సతీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో 8వ తేదీన విద్యుత్ సరఫరా నిలిపవేత

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ఈనెల 8వ తేదీన విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఈనెల 8వ తేదీ శుక్రవారం 220/33కెవి రంపచోడవరం సబ్ స్టేషన్‌లో వార్షిక మరమ్మతుల కారణంతోపాటు విద్యుత్ లైన్లకు దగ్గరగా ఉన్న చెట్లు కొమ్మలు నరుకుతున్న కారణంగా రంపచోడవరం, మారేడుమిల్లి, గంగవరం, దేవీపట్నం, అడ్డతీగల, వై.రామవరం, రాజవొమ్మంగి మండలాలు పరిధిలోని గిరిజన గ్రామాలకు ఆరోజు ఉదయం 09.00 గంటలు నుండి మధ్యాహ్నం 03.00 గంటలు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, కాబట్టి ఏజెన్సీప్రాంతంలోనివిద్యుత్‌వినియోగదారులు సహకరించవలసినదిగా విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.గాబ్రియేల్ విజ్ఞప్తి చేశారు.

## 8న ఏలూరు డి4 సెక్షన్ పరిధిలో విద్యుత్ కోతలు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు డి4 సెక్షన్ పరిధిలో 11 కెవి మదవపురం ఫీడర్ పరిధిలోగల మడవపురం, పాలగూడెం, ఎస్సీ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లైన్లో గల చెట్లు నరుకుటకు గాను ఈ నెల 8వ తేదీ శుక్రవారం ఉదయం 8 గం.ల నుండి మధ్యాహ్న 1 గం.ల వరకు పైన పేర్కొన్న పరిసరప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ ,ఏలూరు కె.ఎం. అంబేద్కర్ తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా కోరారు.

## 8న రామసింగవరం,కూచింపూడి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ కోతలు

**పెదవేగి,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలం, సెక్షన్ పరిధిలో 33/11 కెవి రామసింగవరం సబ్ స్టేషన్ 33/11కెవి కూచింపూడి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11కెవి ఫీడర్లు ట్రీ కట్టింగ్, లైన్ల మరమత్తులు నిమిత్తం 8వ తేదీ శుక్ర,గురువారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని ఏలూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ కె.యం. అంబేద్కర్ తెలిపారు. అందువల్ల ఆ సబ్ స్టేషన్ పరిధిలో గల రామసింగవరం,బాదరాల ,కూచింపూడి,గోవిందవారి గూడెం పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందన్నారు. కావున వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## రత్నగిరి ప్రదక్షణకు తరలిరండి..

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : అన్నవర దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్, ఈవో రామచంద్ర మోహన్ ఆదేశం మేరకు. ఏలేశ్వరం అనంతలక్ష్మి సమేత శ్రీసత్యనారాయణ స్వామివారి గుడివద్ద 18రోజులుసత్యదీక్ష.ధరించినభక్తులకి ఆలయంవద్ద స్వామివారికి అభిషేకం.పూజ అయిన తర్వాత అర్చకులు పొన్నూరు సత్యనారాయణ ఆచార్య నరసింహఆచార్య సత్యస్వామికి మాలాధారణం చేశారు. ఈ నెల 13.తేదీన అన్నవరంస్వామి వారి తెప్పోత్సవం 15 తేదీన స్వామివారి గిరిప్రదక్షిణలో సత్యస్వాములుభక్తులు పాల్గొనాలని స్వామి వారి ఆశీస్సులు పొందాలని సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు భక్తులకు వివరించారు. అయ్యప్ప స్వాములు. బదిరెడ్డిగోపి సత్యస్వాములు బూరుగుపూడి, చిన్నఏలూరు, లింగంపర్తి, ప్రత్తిపాడు చుట్టుపక్కల భక్తులు 82 మంది భక్తులు సత్య దీక్ష ధరించారు. ఈ కార్యక్రమంలో స్వామి భక్తులు పొట్టసత్యనారాయణ. ఉల్లూరి త్రిమూర్తులు వట్టూరి అమ్మోజి . పసుపులేటి అర్జునరావు సూర్య కుమారి, నామాల శీను, దాడిశెట్టి శేషగిరి అశోక్. శివగోపాలకృష్ణ లతోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాడుతాం.. కేసులకు భయపడవద్దు..

మొదటిపేజి తరువాయి

ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రసాద్ రాజు వెల్లడించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ప్రతి క్షణం పేదల కోసమే ఆలోచించడంతో పార్టీ కార్యకర్తలు నిర్లక్ష్యానికి గురైన మాట వాస్తవమేనని అంగీకరించారు. భవిష్యత్తులో అటువంటి పొరపాటు జరగదని, కష్టపడిన కార్యకర్తలకు కచ్చితంగా తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు.అధికారపార్టీ వేధింపులకు, కేసులకు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని వారి వెన్నంటి నడుస్తుందని ప్రకటించారు.హోంమంత్రి వంగలపూడి అనిత పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించాలని ప్రసాద్ రాజు డిమాండ్ చేశారు. మాజీ డిప్యూటీ సీఎం, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జికొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ఐదు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందనివిమర్శించారు. పార్టీ పునర్నిర్మాణానికి, బలోపేతానికి అందరూ కలిసి రావాలని ఆయన కోరారు. నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఉమా బాల మాట్లాడుతూ గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుని ముందుకు సాగవలసిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముప్పిడి సంపత్ కుమార్, సీనియర్ నాయకులు కర్రి భాస్కరరావు,కొలుకులూరి ధర్మరాజు,చెన్నా జనార్దన్ రావు, కైగాల శ్రీనివాస్ రావు, పెంటపాడు ఎంపీపీ దాసరి హైమావతి, తాడేపల్లిగూడెం వైస్ ఎంపీపీలు కట్టా రంగబాబు, ఇంకా పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వయో వృద్ధులకు జిల్లా యంత్రాంగం బాసట

మొదటిపేజి తరువాయి

నెక్ట్స్ జెన్ లాబరేటరీస్ ఆధ్వర్యంలో వృద్ధుల కొరకు ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును జిల్లా కలెక్టర్,శాసనసభ్యులు సందర్శించి టెస్టులువివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభా వంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి డి.రామ్ కుమార్, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ బోనం పాండురంగారావు, అసోసియేట్ ప్రెసిడెంట్ మట్లపూడి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లపూడి గాంధీ, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ అధికారి దాయన సురేష్ చంద్ర జీ, నెక్ట్స్ జెన్ లాబరేటరీస్ సీఈఓ కొమ్ముల మురళీకృష్ణ, లైన్ ఇంటర్నేషనల్ సిహెచ్ కృష్ణంరాజు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు సయ్యద్ బాజీ, ట్రెజరర్ డాక్టర్ కట్రెడ్డి సత్యనారాయణ, ఫౌండర్ సెక్రటరీ గ్రంధి వెంకటరావు, ఫౌండర్ ప్రెసిడెంట్ ఆరేటివెంకటసత్యనారాయణ,సభ్యులువంగ నరసింహారావు,జిల్లాలోని సీనియర్ సిటిజన్స్, పాల్గొన్నారు.

## 8న ఏలూరు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు మండలం, 33 కేవి ఏలూరు సబ్ స్టేషన్ లోమరమ్మతులు చేయుటకు ఈ నెల 8వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును. అందువల్ల రామకృష్ణపురం,గులాబీ తోట, నెహ్రు కాలనీ, విజయ గార్డెన్స్, మినీ బైపాస్,పవర్ పేట,పాత బస్టాండ్ ,గూడ్స్ షెడ్ రోడ్డు, వసంత మహల్ సెంటర్ ,పడమరవీది ,గొల్లయ గూడెం ,సుబ్రహ్మణ్యం కాలనీ ,వంగాయ గూడెం ,గాంధీ కాలనీ,పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.ఎం.అంబేద్కర్ తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా కోరారు.

## ఎన్నికల కోడ్ అమలుతో సర్వ సభ్య సమావేశం వాయిదా

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బుధవారం నిర్వహించాల్సిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం వాయిదా పడినట్లు అడ్మినిస్ట్రేటివ్ అధికారి రత్న రాజు తెలిపారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరగవలసినసమావేశానికి,జడ్పీటిసివడుగులజ్యోతి, ఎంపీటీసీలు, సర్పంచులు విషయ తెలుసుకొని ఆవేదనతో వెళ్లిపోయారు.

# దేవాంగ చేనేత వర్గానికి నామినేటెడ్ పదవులలో తీవ్ర అన్యాయం



పెనుమంట్ర,మేజర్‌న్యూస్ : మార్టేరు దేవంగుల కమ్యూనిటీ హాల్ నందు విలేకరుల సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ప్రసార కార్యదర్శి రోబ్బి భాస్కరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేనేత జనాభాలో 16 లక్షల జనాభా వున్న దేవాంగ చేనేత వర్గానికి నామినేటెడ్ పదవులలో తీవ్ర అన్యాయం జరిగింది. కేవలం ఒకే ఒక చేనేత వర్గానికే పదవులు ఇచ్చారు. మిగిలిన వారికీ ఒక్క నామినేటెడ్ పదవి కూడా ఇవ్వలేదు. పార్టీ పెట్టినప్పటి నుండి దేవాంగ సమాజం పార్టీకి అండగా వుంటూ పార్టీ విజయానికి కృషి చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మా పై దృష్టి సారించి నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని కోరారు.

దేవాంగులు అంటేనే 80శాతం తెలుగుదేశం కార్యకర్తలు అనే పేరు సంపాదించుకున్న దేవాంగులు ఈరోజు ఏ నామినేట్ పోస్టులకి కానీ కనబడుట లేదా ? మీరు ఇస్తున్నటువంటి చేనేత కమ్యూనిటీ కన్నా ఎక్కువ జనాభా కలిగిన దేవాంగ చేనేత కమ్యూనిటీ కూడా ఉంది అని అన్నారు. మాకు ప్రత్యేకంగా రావాల్సిన దేవాంగ కార్పొరేషన్, నామినేటెడ్ పదవుల్లో మమ్మల్ని మీరు గుర్తించుకోగలరని అన్నారు,జాతీయ చేతి వృత్తుల పార్టీ జిల్లా అధ్యక్షుడు అల్లాడ సూర్య భాస్కర్ రావు,దేవాంగ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ బల్ల మాసరయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లాడ రామకృష్ణ, వట్టం లక్ష్మణ్, కొడవటి వీరభద్రరావు, పిచ్చుక మహేష్, అల్లాడ గిరి, మోహన్, కొడవటి వెంకటరమణ, పిచ్చుక పూర్ణ వరప్రసాద్, పాల్గొన్నారు.

# 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



పాలకొల్లు, మేజర్ న్యూస్: వైద్య ఆరోగ్యశాఖలో ప్రజలకు పలు రకాల వైద్య సేవలు అందించడంలో విధులు నిర్వహిస్తున్న 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పశ్చిమగోదావరి జిల్లా 104 సిబ్బంది బుధవారం నరసాపురం డివిజన్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ.డాక్టర్ స్వరూప్ కి వినతి పత్రం అందజేశారు, అలాగే పిహెచ్సి డాక్టర్ సౌజన్య కి వినతి పత్రం అందజేశారు ,ఈ సందర్భంగా 104 జిల్లా ప్రధాన కార్యదర్శి వడూరి సురేష్ మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని కుటుంబాలను పోషించడం చాలా కష్టంగా ఉందని వాపోయారు 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహించి ప్రజాధనం వృధా కాకుండా చూడాలని అలాగే ఉద్యోగస్తులు అందరికీ ప్రతినెల క్రమంగా జీతాలు ఇవ్వాలని కోరారు. జీవో నెంబర్ 7 ద్వారా జీతాలు చెల్లించాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ డబ్బులు తిరిగి చెల్లించాలని సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ సిస్టమును అమలు చేయాలని అలాగే సీనియర్స్ డ్రైవర్స్ కాంట్రాక్టులో పెట్టాలని ఉద్యోగులకు యాజమాన్యం ద్వారా రావలసిన ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు. యూనియన్ ప్రెసిడెంట్ విజయ కుమార్ ప్రధాన ప్రధానకార్యదర్శి వి సురేష్ వైస్ ప్రెసిడెంట్ జి.సాధు సుందర్ సింగ్ జిల్లా యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగ వారం రాత్రి జీలుగు మిల్లి మండలంలోని దర్భ గూడెంలో జాతీయ రాహదారిపై చోటు చేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దర్భగూడెం గ్రామానికి చెందిన కావాల రామకృష్ణ (55) మంగళవారం రాత్రి సమయంలో జాతీయ రాహదారిపై నడుచుకుంటూ రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన గ్రామస్థులు అతని బంధువులకు, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. 108కి సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ప్రవేట్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు.ఆయన చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ.పి.నవీన్ కుమార్ తెలిపారు.

# టెన్ని కాయిట్ పోటీల్లో ప్రతిభ చాటిన కానుకొల్లు విద్యార్థులు

**మండవల్లి,మేజర్‌న్యూస్:** ఉమ్మడి కృష్ణా జిల్లా ,జడ్పీహెచ్ఎస్ గూడూరు నందు జిల్లా స్థాయి టెన్ని కాయిట్ పోటీల్లో కానుకొల్లు విద్యార్థులు అత్యున్నత ప్రతిభ చూపించారు. సీనియర్ బాలుర విభాగంలో జి నాగ సాయి జి మోహన్ శశి సీనియర్ బాలికల విభాగంలో ఎల్ రుక్మిణి దేవి జి సౌమ్య కీర్తి జూనియర్స్ బాలుర విభాగంలో కే వంశీకృష్ణ ఎల్ నవదీప్ జూనియర్ బాలికల విభాగంలో ఎస్ కావ్యాలను రాష్ట్ర పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. మారుమూల గ్రామీణ ప్రాంతం విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే విధంగా తర్ఫీదు ఇచ్చిన పిఈటి సత్యనారాయణని పాఠశాల హెచ్ఎం మాధవ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రీడల వల్ల అనేక లాభాలు వారికి వివరించారు. క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు గ్రామస్తులు అభినందించారు. ఈ నెల 9,10 వా తేదీల్లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలు చింతలపూడి నందు జరుగుచున్నాయని వీటిల్లో ప్రతిభ చూపి



ఉపాధ్యాయులకు గ్రామస్తులకు మంచి పేరు తేవాలని హెచ్ఎం కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థుల్ని అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లో ఇంకా బాగా ఆడి మంచి పేరు తేవాలని ఆల్ ద బెస్ట్ చెప్పారు.

## వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి : ఏడిఈ అనిల్ కుమారి




నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ : వరి సాగులో వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించటం వల్ల తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందవచ్చునని ఏడిఈ అనిల్ కుమారి అన్నారు. బుధవారంమండలం లోని రుస్తుంబాద రైతు సేవా కేంద్రాల పరిదిలో సర్పంచ్ బందెల భారతిఅధ్యక్షతనపొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఇఅనిల్ కుమారి మాట్లాడుతు వరిలో మేలైన యజమాన్య పధతులు అయిన పురుగు మందుల వాడ కం,కలుపు యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కలిగించారు. వ్యవసాయ అధికారి శామ్యూల్ జాన్సన్ మాట్లాడుతు వరిలో ఎరువుల యజమాన్యం గురించి ధాన్యం కొనుగోలు కేంద్రాల గురించీ రైతులకు తెలియ చేసారు. రైతులు మాట్లాడుతు రుస్తుంబాద మురుగు కాలువ సమస్యను పరిష్కరించాలని అలానే రాయతీపై వ్యవసాయ యంత్ర పరిక రాలు,జింకు, జిప్సమ్ అందచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ.శ్రీనివాస దొర ,యడ్లపల్లి అర్జునుడు, కృష్ణ నరసింహ,కంబాల వెంకన్న నాయుడు, సింగులూరి వెంకన్న నాయుడు,సిరిగినీడి వెంకట సత్య నారాయణ తధితరులు, పాల్గొన్నారు.

## 8,9 వార్డులలో 'దేశం' సభ్యత నమోదు



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**పట్టణంలోని8,9వార్డ్‌లలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొన్నారు. పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కొల్లు పెద్దిరాజు, జక్కం శ్రీమన్నా రాయణ,కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, సంకు భాస్కర్ నాయుడు, పెమ్మాడివెంకట శ్రీదేవి,గుని శెట్టి రామకృష్ణ,సిరిగినీడి లక్ష్మి, సుంకర లెనిన్ బాబు, కావాలి పొరపు సుబ్బు,మల్లాడి మూర్తితదితరులు పాల్గొన్నారు.

## కొత్త బస్టాండ్‌లో క్రాడిల్ రిసెప్షన్ సెంటర్ పునరుద్ధరణ




**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ,ఏలూరు వారి ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ నందు క్రాడిల్ రిసెప్షన్ సెంటర్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ పునరు ద్ధించారు. ఈనెల 7వ తేదీన గర్భస్థ శిశు దినోత్సవ సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా క్రాడిల్ రిసెప్షన్ సెంటర్,చంటి బిడ్డల తల్లులు పాలిచ్చే గదులను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఎవరైనా వద్దు అనుకున్న బిడ్డలను రోడ్డు ప్రక్కన, కాలవల్లోనూ,చెత్త బుట్టలలోను విడిచి పెట్టకుండా, ఇటువంటి ఉయ్యాల నందు విడిచిపెట్టాలని,అలాగే 1098 లేదా 100 మరియు 181కానీ ఫోన్ చేసి సమాచారాన్ని తెలియచేయాలని,అలా తెలియజేసిన వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని సూచించారు. అలాగే ఆ బిడ్డల రక్షణను అధికారులు తీసుకుంటారని, వారిని సంరక్షించడం లేదా చట్ట ప్రకారం దత్తత ఇవ్వడం చేస్తారని తెలియజేశారు. ఈ క్రాడిల్ రిసెప్షన్ సెంటర్లు కొత్త బస్టాండ్, గవర్నమెంట్ హాస్పిటల్ మరియు శిశు గృహ నందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ ప్రాజెక్టు డైరెక్టర్ పి పద్మావతి,డి.సి.పి ఓ సూర్యచక్రవేణి తదితరులు పాల్గొన్నారు.

# 'కొట్టు' అనుచరులు నోరు అదుపులో పెట్టుకోవాలి

**– మండిపడిన మాజీ కౌన్సిలర్లు,కూటమి నాయకులు**




**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం నియోజవర్గం జనసేన పార్టీ కార్యాలయం నందు మాజీ ఉప ముఖ్యమంత్రి,వారి నాయకులు పై,కూటమి నాయకులు,మాజీ కౌన్సిలర్స్ మండిపడ్డారు. కొట్టు సత్యనారాయణ చేసిన అవినీతిపై తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు మాట్లాడుతూ ఈతకోట తాతాజీ చైర్మన్ గా ఉన్నప్పుడు 100 అడుగుల రోడ్డు ఉన్న మాస్టర్ ప్లాన్ గురించి ఏకాభిప్రాయంగా మీరు ఎవరెవరికి ఎంతెంత ఇచ్చారో అందరికీ తెలిసిన విషయమేనని, మీ జయలక్ష్మి థియేటర్ని కళ్యాణ మండపంగా మార్చినప్పుడు మాస్టర్ ప్లాన్ గురించి అదే విధంగా మున్సిపాలిటీ టాక్స్ గురించి ప్రభుత్వానికి ఎంత ఎంత కట్టాలో మీడియా సమావేశంలో గుర్తు చేశారు. శాసనసభ్యులపై చేసిన ఆరోపణల గురించి పట్టించుకున్న నాధుడులేరని జీవితాంతం మాజీ అనే పేరుతో ఉండిపోతానని భయంతో బొలిశెట్టి శ్రీనివాస్ విజయాన్ని జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. 6వ వార్డు కౌన్సిలర్గా ఉన్నప్పుడు కొండయ్య చెరువుకు పక్కన గ్రావెల్ రోడ్డు తారు రోడ్డు వేయించారని,ఎల్ఈడి లైట్స్ అవకతవకలు గురించి చెప్తుంటే నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. వీటికి కన్నా "కే టాక్స్" జీవిత చరిత్ర ప్రజల దగ్గర ఉందని అన్నారు. జనసేన దళిత నాయకులు చాపల రమేష్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు ముప్పుడి సంపత్ కుమార్ పై విరుచుకు పడ్డారు. మా దగ్గర నీ అవినీతి చిట్టా ఒక గ్రంథం లాగా రాయొచ్చని, దళిత జాతికి మచ్చ తెచ్చిన వ్యక్తివి నువ్వు అని, నోరు అదుపులో పెట్టుకొని మెలగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారం వెంకటేశ్వరరావు, సింగం సుబ్బారావు,అంబాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాణసంచా పేలుడు ఘటనలో మృతుడి కుటుంబానికి రూ.1 లక్ష సాయం

**– చెక్కు అందించిన ఎమ్మెల్యే చంటి, గన్ని వీరాంజనేయులు**

**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలూరు తూర్పువీధి పేలుడు ఘటనలో మృతి చెందిన దుర్గాసిసుధాకర్ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటా మని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి భరోసా ఇచ్చారు. బుధవారం ఏలూరు వన్ టౌన్లోని నవాబ్ పేట కాలనీలో సుధాకర్ ఇంటికి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులుతో కలిసి వెళ్ళి ఎమ్మెల్యే చంటి బంధువులను పరామర్శించిన అనంతరం సుధాకర్ చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం టిడిపి ప్రకటించిన 1లక్ష రూపాయల ఆర్ధికసాయం చెక్కును గన్ని వీరాంజనేయులుతో కలిసి ఎమ్మెల్యే చంటి సుధాకర్ భార్యకు అందజేశారు. అనంతరం ఆశ్రం ఆసుపత్రికి చేరుకుని ఇదే ఘటనలో గాయాలపాలై ఆశ్రం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎం. పెద్దిరాజు ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే స్వయంగా తెలుసుకున్నారు. బంధువులతో మాట్లాడి, వారికి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన విధంగా 20 వేల రూపాయలను అందించి ధైర్యం చెప్పారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తూర్పువీధి ఘటన అత్యంత విచారకరమని అన్నారు. అనుకోని ఈ ఘటనలో బాధితులుగా మారిన వారిని ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ అన్ని చర్యలు చేపట్టిందన్నారు. అందులోభాగంగానే ఒక్కొక్కరికీ ఆర్ధికసాయం అందిస్తూ వస్తున్నామన్నారు. అలాగే సుధాకర్ భార్యకు ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు ఎమ్మెల్యే చంటి తెలిపారు. ఎమ్మెల్యే వెంట జనసేన ఏలూరు ఇన్ఛార్జ్ రెడ్డి అప్పలనాయుడు, కో-ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం. జా లా బాలాజీ, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, అమరావతి అశోక్, వందనాల శ్రీను, బొద్దాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఆర్ విదానంపె విద్యార్ధులకు అవగాహన





**ఏలూరు,మేజర్న్యూస్:** సర్.సి.ఆర్.రెడ్డి కళాశాల ఎం.బి.ఏ., ఏలూరు సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఐ.క్యూ.ఎ.సి. సంయుక్త ఆధ్వర్యంలో సర్.సి.ఆర్.రెడ్డి పి.జి. కళాశాలలో లైఫ్ సేవింగ్ సిల్క్స్, సి.పి.ఆర్. చేయు విధానం మానసిక ఆరోగ్యం అనే అంశాలపై వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విపత్తు నిర్వహణ సభ్యులు, ప్రముఖ ఫస్ట్ ఎయిడ్ ట్రైనర్ చిన్ని సత్యనారాయణ ముఖ్యఅతిథి గా పాల్గొని విద్యార్థులకు సి.పి.ఆర్. పై అవగాహన సి.పి.ఆర్. చేయు విదానం గూర్చి తెలియ చేసి అత్యవసర పరిస్థితులలో మనిషి ప్రాణాన్ని పునఃరుద్దరించటానికి సి.పి.ఆర్. విధానం అత్యంత ప్రధానమైనదని దీని ద్వారా మనిషి ప్రాణాన్ని కాపాడడం మాత్రమే కాకుండా ఒక కుటుంబాన్ని కూడా కాపాడిన వారు అవుతారని కాబట్టి ప్రతి ఒక్కరు తప్పకుండా సి.పి.ఆర్. చేసే విధానాన్ని నేర్చుకొవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మానసిక వ్యాధి నివారణ కన్సల్టెంట్ అక్కింశెట్టి రాం బాబు పాల్గొని విద్యార్ధులు మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలని ప్రస్తుత పరిస్థితులలో విద్యార్ధులు తీవ్రమైన మానసిక ఒత్తిడులకు, కృంగుబాటు తనం, ఆందోళన, బయం, బిడియం మొదలైన వాటితో సతమతమవుతున్నారని, వీటాన్నింటిని తొలగించు కోవలసిన లేదా అదుపులో ఉంచుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైధ్యులు డా.రావి గొపాల కృష్ణయ్య, డా.దిరిశాల వరప్రసాద్, లయన్ దాసర గణేష్ బాబు, డా.కె అశోక్ రెడ్డి, శ్రీ వంకినేని కిషోర్, సర్ సి.ఆర్.ఆర్. పి.జి. కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాస రావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎ.రామరాజు, పి.జి. కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.ఆర్.యస్.బాబు యలమర్తి, ఎం.బి.ఏ డైరెక్టర్ డా.రంగు శ్రీనివాసరావు,డాక్టర్ తేరరాజేష్, యం.ఉపేంద్ర, డా. వై సౌజన్య, జీవిఎస్ రవింద్రబాబు, పాలి హేమంత్ సుబ్బారావు, వి.శ్రీనివాసరావు, ఐ.క్యూ.ఎ.సి. కో-ఆర్డినేటర్ డా. జి రాము తదితరులు ముఖ్య అతిధులను ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## షష్ఠి ఉత్సవాల పనులకు ఎమ్మెల్యే డా.కామినేని రాటతో శ్రీకారం



ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : ముదినేపల్లి మండలం సింగరాయపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం షష్టి ఉత్సవాల ఏర్పాట్ల పనులకు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. షష్టి ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చూడాల న్నారు. వచ్చే వారి రద్దీని ముందుగానే గుర్తించి ఏర్పాట్లుచేసి పర్యవేక్షించాలన్నారు. శాంతిభద్రతలు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. తాగునీటి సౌకర్యం , వైద్యం అందుబాటులో ఉంచాలని,పారిశుద్ధ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రుద్రరాజు గంగాశ్రీదేవి ,మండల పార్టీ అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి ,నాయకులు చలసాని జగన్మోహన్రావు, బొంగు రవికుమార్, పరసా విశ్వేశ్వర రావు ,వీరంకి వెంకయ్య ,కొండ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రలో మార్కెటింగ్ రీసెంట్ ట్రెండ్పై వర్క్ షాప్



**నర్సాపురంరూరల్,మేజర్న్యూస్ :** మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో మార్కెటింగ్ రీసెంట్ ట్రెండ్ పై రెండు రోజులపాటు ఎంబీఏ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెన్నై ఏలియ టెక్ అప్లై ఇన్సెస్ వైస్ ప్రెసిడెంట్ బండి సురేష్ రిసోర్స్ పర్సన్గా హాజరయ్యారు. బుధవారం జరిగిన ఈ ఆయన మాట్లాడుతూ బిబిఏ,ఎంబీఏ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కే వి సత్యనారాయణ,కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ గోపీచంద్, గంట గ్రేస్, ఓ సూరి శ్రీదేవి తదితరులు మాట్లాడారు.

## ఛాంబర్స్ కళాశాలలో కెరీర్ గైడెన్స్పై సెమినార్



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక బిఆర్ఆర్ అండ్ జికేఆర్ చాంబర్స్ కళాశాలలో బుధవారం"కెరీర్ కనెక్ట్" అనే అంశం మీద సెమినార్ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా రాహుల్జైన్,ప్రొఫెషనల్ స్పీకర్, (హైదరాబాద్) హాజరయ్యారు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావుముఖ్యవక్తని విద్యార్థులకు పరిచయం చేశారు. ముఖ్య వక్త మాట్లాడుతూ క్లాస్ రూమ్లో నేర్చుకున్న విద్య ఉద్యోగం సంపాదించడానికి సరిపోదని మనకుఉన్నజ్ఞానమును నైపుణ్యముగా మలుచుకున్నప్పుడే అదిఉపయోగపడుతుందని,విద్యార్థులందరూ కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని అలాగే ప్రతి ఒక్కరు వచ్చిన అవకాశాలను సరైన సమయంలో సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ముందుకు వెళ్లాలని కోరారు. ఈ సెమినార్ కార్యక్రమానికి కళాశాల అకాడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఏబీఎన్ మూర్తి, నందుల సీత రామారావు మేనేజ్మెంట్ అండ్ కామర్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులురాధామాధవి,ప్రసన్న నాగదేవి,ఎ.ఉషశ్రీ, సత్యవేణి, బి.శిరీష కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఇంచార్జ్ యు.జానకి రామయ్య టీ మీనా, కాలేజీ ఏవో రామలింగారెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అపార్ నమోదుపై ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్ధులకు ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్టరీ(అపార్) నమోదు యుద్ధప్రాతిపధికన నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లాలోని ఎంఇఓలు,మున్సిపల్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అపార్ ఆధార్ అనుసంధానం కు సంబంధించిన ప్రక్రియపై మండలాల వారీగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అపార్ నమోదు కార్యక్రమంలో జిల్లాను ముందుంచడానికి 24 గంటల్లో నూరుశాతం పూర్తిచేసి నివేదికను అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల హెచ్ఎం లు అపార్ నమోదు పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాలని విద్యార్ధుల పుట్టినతేదీ నమోదు విషయంలో డాక్యుమెంట్స్ ఆధారంగా నమోదుచేయాలని ఈ నమోదులో ఎటువంటి లోపాలున్నా సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ నమోదు ప్రక్రియకు అవసరమైయితే సచివాలయాల సిబ్బందిని ఉపయోగించుకోవాలని సూచించారు.

కొన్ని ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలలు అపార్ నమోదు కార్యక్రమాన్ని ఇప్పకిటీ ప్రారంభించలేదని తన దృష్టికి వచ్చిందని దీనికి సంబంధించి జిల్లా విద్యాశాఖాధికారి వీటి నమోదుపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 34 ఆధార్ కేంద్రాలు అపార్ నమోదుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. డిమాండ్ ఎక్కువవున్న పాఠశాలలోనే ఆధార్ కేంద్రంఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. పుట్టిన తేది ధృవపత్రం లేనివారు రెవిన్యూ డివిజనల్ అధికారి వారిద్వారా పుట్టినతేదిధృవపత్రంపొందవచ్చన్నారు. సమావేశంలో జెడ్పి సిఇఓ కె.సుబ్బారావు, డిఇఓ ఎం. వెంకటలక్ష్మీ,మున్సిపల్ కమీషనరు ఎ.భానూప్రతాప్ తదితరులు ఉన్నారు.

# 'సంతోషానికి దోహదం చేసే సూత్రాలు

– మన పాత్ర' అంశంపై వర్క్ షాప్



**నరసాపురం,మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీవై.యన్. కళాశాల ఐ.క్యు.ఎ.సి. సెంటర్ ఆధ్వర్యంలో 'సంతోషానికి దోహదం చేసే మూల సూత్రాలు మన పాత్ర'అనే అంశంపై అధ్యాపకులకు, విద్యార్ధిని విద్యార్ధులకు రెండు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కి బెంగుళూరుకు చెందిన 'ఎన్ స్మైల్స్' సంస్థసి. ఈ.ఓ. తేజూ ముఖ్య అతిదిగా విచ్చేసి ప్రసంగించారు.బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో తేజూ మాట్లా డుతూ 'మనం ఆనందంగా ఉండాలంటే మన లక్ష్యాలను బలంగా నిర్ణయిం చుకొని వాటిని సాధించినప్పుడు మాత్రమే మనకు సంతోషం, ఆనందం లబిస్తాయని, అందుకుగాను నిరంతరం కృషి చేయ వలసి ఉంటుందని అన్నారు.

మన సంతోషానికి మంచి అలవాట్లు, ఆటిట్యూడ్, ఆరోగ్య పరిరక్షణ, పాజిటివ్ థింకింగ్, యోగా, మెడి టేషన్ కూడా ఎంతో దోహదం చేస్తాయని,మనం కోపాన్ని, ద్వేషాన్ని, ఆవేశాన్ని, విమర్శలను, ఇగో ఫీలింగ్స్‌ని నియంత్రించి నప్పుడు మాత్రమే సుఖంగాను, సంతోషంగానూ ఉంటామన్నారు. ఈవర్క్‌షాప్‌కి కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు, ప్రిన్సిపాల్ డా.చింతపల్లి కనకారావు, పి.జి. డైరెక్టర్ డా.నిమ్మల చింతారావు, కళాశాల డీన్ డా.గంధం శ్రీ రామ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం, ఎం.బి.ఎ హెడ్ డా.ఆర్.పార్ధసారధి, హెచ్.ఆర్.డి. సెంటర్ డైరెక్టర్ డా.సిహెచ్. శ్రీనివాస్, కమ్యూనిటీ సర్వీస్ సెంటర్ కోఆర్డినేటర్ భీమడోలు ప్రసాద్, యన్.ఎస్.ఎస్. ప్రోగ్రాంఆఫీసర్స్ చింతాసోమేశ్వరి, ఎస్.యాకోబు అధ్యాపక, అద్యపకేతర బృందం విద్యార్ధిని విద్యార్ధులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : కమిషనర్ అంజయ్య



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఏం అంజయ్య అధికారుల నాదేశించారు. బుధవారం స్థానిక 16వ వార్డులో పారిశుధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ పట్టణ పరిధిలో ఉన్న ప్రతి వార్డులో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.పారిశుధ్యం లోపిస్తే అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు.దోమలునిర్మూలన కోసంతగు చర్యలు తీసుకోవాలని శానిటరీ సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో 16వవార్డు కూటమిఇంఛార్జ్ మౌలాలి, సుజిత్, సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్.సానిటరి మేస్త్రి కిషోర్,నరేష్ సచివాలయ సిబంది పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు రూ.20 లక్షలు ఋణం

– యూబిఐ రిజనల్ మేనేజర్ నరేంద్ర

**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** స్వయం సహాయక సంఘాలకు యూబీఐ బ్యాంకు ద్వారా గ్రూపుకి 20 లక్షలు రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని యూబిఐ రీజనల్ మేనేజర్ (ఆర్ఎబిడి) కె.నరేంద్ర వర్మ తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆగిరిపల్లి బ్రాంచ్ మరియు అడవినెక్కలం బ్రాంచ్ (సిబిఆర్ఎం) కమిటీ ( కమ్యూనిటీ బేస్డ్ రికవరీ మెకానిజం) సమావేశం బుధవారం స్థానిక అగిరిపల్లి వెలుగు కార్యాలయంలో ఏపీఎం దయాల రాజశేఖర్ అధ్యక్షతననిర్వహించారు.ఈ సిబిఆర్ఎం సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యూబిఐ రీజనల్ మేనేజర్ నరేంద్ర వర్మ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు అర్హత కలిగిన ప్రతి సంఘం వారు సీసీఎల్ లోన్స్ తీసుకోవాలని, తిరిగి సక్రమంగా చెల్లించాలని, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని తెలిపారు. ఏపిఎం దయాల రాజశేఖర్ మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ రుణాల రికవరీ లో ఆగిరిపల్లి మండలం జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉందని, బ్యాంకు లింకేజ్ కి అర్హత కలిగిన సంఘాలన్నీ,బ్యాంకు లింకేజీ




లోన్లు తీసుకోవాలని,మహిళలందరూ పారిశ్రామిక వేత్తలుగా, వ్యాపారవేత్తలుగా తయారు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూబిఐ ఆగిరిపల్లి బ్రాంచ్ మేనేజర్ ఎం.జగన్ మోహన్ రావు యూబిఐ అడవినెక్కలం బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ కె.అరవింద్, సీసీలు దివ్,లక్ష్మి,హుసేన్‌బీ,అకౌంటెంట్ రజిత,కంప్యూటర్ ఆపరేటర్ రాంబాబు, వివోఎలు,బుక్ కీపర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు నిర్వహణ సక్రమంగా ఉండాలి

– ఎమ్మెల్యే డా కామినేని శ్రీనివాస్



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ధాన్యం కొనుగోలు నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు.మండలంలోని బొమ్మినంపాడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సరైన సమయంలో సేకరించి రైతులకు సంచులు అందించాలని నాణ్యత ప్రమాణాలు గుర్తించేటప్పుడు రైతులకు నష్టం కలగకుండా నిబంధనలుపాటించాలన్నారు.రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. మండలంలో,నియోజకవర్గంలో ఉన్న కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులు దళారుల బారినపడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసినకేంద్రాలనురైతులు వినియోగించుకోవాలని కేంద్రాల నిర్వహణ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారం సుధ, నియోజవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహరావు,మండల పార్టీ అధ్యక్షులు చల్లగుల్లశోభనాద్రి చౌదరి,బొప్పన సుందర్రామయ్య ,ఈర్పుగంటి శ్రీనివాస్ ,దావు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికకు వెళ్లే రోడ్డుకి మోక్షం

– జనసేన మండల,టౌన్ అధ్యక్షులు పసుపు లేటి రాము, కోలా మధు చొరవతో



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** స్మశాన వాటికకు వెళ్లేందుకు ఎన్నో ఏళ్లుగా సరైన రహదారి లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తులకు రహదారి మరమ్మత్తుతో మోక్షం కలిగింది. జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము చొరవతో టౌన్ అధ్యక్షులు కోలా మధు ఆధ్వర్యంలో జనసైనికులు రహదారికి మరమ్మతులు చేసి మోక్షం కల్పించారు. వారు చేసిన అభివృద్ధికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల, టౌన్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజలకు ఏది అవసరమో దానిని తీర్చేందుకు తాము ముందుంటామని పేర్కొన్నారు. తమ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కృషితోనే తాము ముందుకు నడుస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి జపసేన నేత చాగంటి ఆర్థిక సహాయం



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోనిధర్భరేవు గ్రామంలోఇటీవలఅనారోగ్యంతోమేడిదిప్రసాద్ మనరణించారు. జనసేన పార్టీరాష్ట్రకార్యదర్శి చాగంటిమురళీకృష్ణ బుధవారంవారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆకుటుంబానికిరు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని ధైర్యంగా ఉండాలనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ ఉమెన్,టేబుల్ టెన్నిస్ మెన్ టీమ్‌ల ఎంపిక





**పెనుగొండ,మేజర్ న్యూస్:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ ఎట్ బాక్సింగ్‌మెన్ అండ్ విమెన్,టేబుల్ టెన్నిస్ మెన్ యూనివర్సిటీ టీం సెలక్షన్స్ స్థానిక ఎస్వికెపి డాక్టర్ కెవిస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్‌లో రెండురోజులుగా ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు హాజరై క్రీడలుపట్లఆసక్తి పెంపొందించుకోవాలని చదువుతోపాటు క్రీడలు కూడా భవిష్యత్తుకు ఎంతగానో తోడ్పడతాయని తమ కాలేజీకి వచ్చిన క్రీడాకారులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అబ్జర్వర్లుగా డివిఆర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి వి నరసింహారాజు మరియు అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమండ్రి నుండి డాక్టర్ ఏ. సత్యనారాయణ హాజరైనరని చైర్మన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి అప్పారావు తెలియజేశారు. రెండు రోజులుగా జరుగుతున్న ఈ క్రీడల్లో బాక్సింగ్ ,టేబుల్ టెన్నిస్ మెన్ అండ్ విమెన్ క్రీడాకారులు బాక్సింగ్ విభాగానికి పది కాలేజీల నుంచి,టేబుల్ టెన్నిస్ ఏడు కాలేజీల నుంచి మొత్తం వందమంది పైగా క్రీడాకారులు పాల్గొన్నారనీ ఈ క్రీడలు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాపిరెడ్డి రెడ్డి,డాక్టర్ జీవి పవన్ కుమార్ రాజు, డాక్టర్ బి మధు కుమార్, ఎన్ నరసింగరావు,ఎమ్.రత్నకుమారి పర్యవేక్షణలో జరిగినట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ క్రీడల్లో టేబుల్ టెన్నిస్‌గాను మహమ్మద్ ఫిరోజ్, దంగేటి నవీన్ కుమార్, కంపాసట్టి సురేంద్ర, రాయి రాముడు,నంగాలం అంజనీ కుమార్లు ఎంపిక చేసినట్లు ,బాక్సింగ్ మహిళలలకుగాను ఎన్.రేష్మ, కే.లోకేశ్వరి, ఎల్. శిరీష, సిహెచ్. లావణ్య ,కె. దేవిశ్రీ, సిహెచ్. సాయి వరలక్ష్మిలు, బాక్సింగ్ పురుషుల విభాగం నుండి సిహెచ్.పృథ్వీరాజ్ వి. పవన్, ఎం.రవి, సిహెచ్.వెంకట్ బి.మోహన్ రాజు, సి. దినేష్, కే.వెంకట సాయిరాం, బి.సత్య తేజ రెడ్డి ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## డా.బాలచందర్‌కు మానవత సత్కారం



**పెనుగొండ,మేజర్ న్యూస్:** మానవత ప్రాంతీయ సమావేశం పెనుగొండ యస్‌వికెపి అండ్ కెయస్‌రాజు ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాలలో రీజనల్ చైర్మన్ బాణాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది.పెనుగొండ, పెనుమంట్ర ,ఆచంట, అత్తిలి, పాలకొల్లు మండలాల అధ్యక్ష కార్యదర్శ కోశాధికారులు హాజరయ్యారు.ఈ సమావేశంలో మానవత పూర్వ అధ్యక్షులు, ప్రస్తుత అడ్వైజరీ బోర్డు మెంబర్ డాక్టర్ బాలచందర్ సాదే పాల్గొని మానవత సేవా కార్యక్రమాలను గేయ రూపంలో రచించి వేదికపై ఆలపించారు. ముఖ్య అతిథి మాననత ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు దేవినేని భాస్కరరావు ,సెంట్రల్ కమిటీ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు ,రాష్ట్ర విస్తరణ అభివృద్ధి కమిటీ కన్వీనర్ డా. కోడూరి రాధా పుష్పవతి, శాంతిర్యాలి కమిటీ చెర్మన్ గమిని రాంబాబు, జిల్లా కన్వీనర్ కొత్త సత్యనారాయణ మూర్తి ,సమన్వయ కర్త కర్రి నరేంద్రరెడ్డి ,పెనుగొండ మండల మానవత అధ్యక్షులు డా. నల్లిమిల్లి విజయరాజు, తదితరులు బాల చందర్ ను ఘనంగా సత్కరించారు.

## 8 నుండి సిపిఎం ప్రజా పోరు యాత్ర

**ఏలూరు,మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ కార్యాలయం నందు ఏలూరు నగర కమిటీ సమావేశం రవి కిషోర్ అధ్యక్షతన జరిగింది.ఈసమావేశంలో కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం లాగానే ప్రజలపై ధరలు బాదుడుకార్యక్రమం కొనసాగిస్తున్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రజానీకంపై 8 వేల కోట్ల రూపాయల కరెంటు చార్జీలు పెంచిందని అన్నారు. వంట నూనెలు, పప్పు దినుసులు ధరలుఆకాశాన్నిఅంటుతున్నాయని విమర్శించారు. మరో పక్క రాష్ట్రంలో మహిళలు పై అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని అరికట్టాలని డిమాండ్ చేశారు.ఇసుక ఉచితం అని అంటున్నారు తప్పితే, ప్రజలకు ఆ విధంగా దొరకడం లేదని అన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు ప్రజా పోరు యాత్ర నిర్వహిస్తున్నదని, దానిని జయప్రదం చేయాలని కోరారు. ఏలూరు పట్టణంలో 8 నుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. అనంతరం 14వ తేదీన ఏలూరు మున్సిపల్ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహిస్తాము అని ఆయన తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో పార్టీ నగర కమిటీ సభ్యులు బి జగన్నాథ రావు,జి రవి కిషోర్, అరుణ కుమారి, రామాంజనేయులు, వివిఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## గాంధీనగర్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**ఏలూరు,మేజర్ న్యూస్:** పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆపార్ కు ఆధార్ అనుసంధాన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని ఆదేశించారు. బుధవారం స్థానిక గాంధీనగర్ నగర పాలకోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సందర్శించారు ఈ సందర్బంగా ఆపార్(ఆటోమేటెడ్ ఐడి పర్మినెంట్ ఎకడామిక్ అక్కౌంట్ రిజిస్టరి) నమోదులో భాగంగా ఇంటర్ వరకు చదువుకున్న ప్రతి విద్యార్థి వివరాలు ఆన్ లైన్లో నమోదు చేయాల్సివుందన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఆధార్ లోని వివరాలు, పాఠశాలలోని రిజిస్ట్రేషన్ లోని వివరాలు, యు-డైస్ ప్లెస్ లోని వివరాలు ఒకేలా ఉండాలన్నారు. ఒకవేళ అటువంటి వ్యత్యాసాలు ఏవైనా ఉంటే సాయంత్రంలోగా సరిచేసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరపట్టీని కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో పారిశుధ్యం, త్రాగునీరు, మధ్యాహ్నం భోజన పథకం తీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకం నాణ్యతా ప్రమాణాలతో విద్యార్థులకు అందజేసే విధంగా ఉపాధ్యాయులు తరచూ భోజనాన్ని తనిఖీ చేస్తుండాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ప్రధానోపా



ాధ్యాయుడు కె.కృష్ణప్రసాద్, మున్సిపల్ కమీషనరు ఎ.భానుప్రతాప్, తహశీల్దారు జి.వి. శేషగిరి, డిప్యూటీ కమీషనరు శివారెడ్డి, మున్సిపల్ ఇంజనీరు సురేంద్రబాబు, డిఇ తాతబ్బాయి తదితరులు ఉన్నారు.

## 573 కేజీల పిడిఎస్ బియ్యం పట్టివేత



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక భార్గవి నగర్ నందు అక్రమంగా నిల్వ ఉంచిన 573 కేజీల రేషన్ బియ్యాన్ని సమాచారం మేరకు సివిల్ సప్లై డిటి జి. నరేష్ కుమార్ పట్టుకున్నట్లు చెప్పారు, అక్రమంగా నిల్వ చేసిన వ్యక్తి తాడి చిన్నబ్బులు (రెడ్డి) పై 6 ఏ కేసు నమోదు చేసినట్లు చెప్పారు, ఈ దాడిలో వీఆర్వో ముక్తేశ్వరి పాల్గొన్నారు,

## అమ్మవారి పాటను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య



**కైకలూరు,మేజర్ న్యూస్,** స్థానిక విద్యాంజలి విద్యాసంస్థల అధినేత అయినటువంటి సయ్యద్ జమీల్ అహ్మద్ తాను స్వయంగా రచించి పాడిన పాట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి రెండు పాటలను వాసవి మాత ముద్దుబిడ్డ ఆర్యవైశ్య అభిమాన నాయకుడు శ్రీరామ్ తాతయ్య జగ్గయ్యపేట ఎమ్మెల్యే చే వారి చేతుల మీదుగా ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా తాతయ్య జమీల్ ని ఘనంగా సన్మానించి సత్కరించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ముస్లిం సోదరుడు కుల మతాలకతీతంగా మా ఆర్యవైశ్యుల ఇలవేల్పు అయినటువంటి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిపై పాటలు పాడడం మా వైశ్యులందరికీ గర్వకారణం అని అభినందించి నారు. ఈ కార్యక్రమంలో పైడిమర్రి జయ శ్యామల, మాల్యాద్రి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి. ఈదా వెంకటస్వామి కైకలూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి. గడిదేసి విజయ్ బూత్ కన్వీనర్. కనిశెట్టి శ్యామ్. కైకలూరు మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి. మరియు జగ్గయ్యపేట ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** దళారులు రైతులు నుండి ధాన్యాన్ని రూ.1400లకే కొనుగోలు చేస్తున్నారని, రైతు పండించే ధాన్యాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి అన్నదాతలను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.బుధవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ వి. శ్రీలక్ష్మి కి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు, రైతులు వినతి పత్రం అందజేశారు. ధాన్యం కొనుగోళ్ల సమస్యలను జిల్లా మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో లక్ష 80వేల ఎకరాలలో వరి పంట సాగు జరగగా 5 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా కాగా ఇందులో 3 లక్షల 40 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేయనున్నట్లు లక్ష్యంగా ప్రకటించారని చెప్పారు. రైతులు పండించిన పంటలో 60 శాతం మాత్రమే కొనుగోలు లక్ష్యంగా ప్రకటించడం వలన మిగిలిన పంటను దళారులకు, వ్యాపాం౦లకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందో ళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కారం చేసి రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసేందుకు అన్ని విధాలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె.జగదీష్,పి.దావీదు పాల్గొన్నారు.

# ఆసుపత్రులలో మహిళా డాక్టర్లు, వైద్య సిబ్బంది రక్షణకు ప్రత్యేక చర్యలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆసుపత్రులలో మహిళా డాక్టర్లు, వైద్య సిబ్బంది రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు ఏఆర్ డిఎస్పీ వి.జి. శ్రీహరి చెప్పారు. ఆసుపత్రులలో మహిళా డాక్టర్లు, ఆరోగ్య సంరక్షణ సహాయకులు, కార్మికుల రక్షణ పరిశీలనకై నియమించిన కమిటీ సభ్యులు బుధవారం స్థానిక ఆశ్రం ఆసుపత్రిలో మహిళా డాక్టర్లు, వైద్య సిబ్బందికి ఏర్పాటుచేసిన భద్రతా చర్యలపై భద్రతా ఆడిట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సిసి కెమెరాలు, సిసి కెమెరాలు పర్యవేక్షణ కేంద్రం,వార్డులు,మహిళల వార్డులు మహిళా డాక్టర్లు, వైద్య సిబ్బంది విశ్రాంతి ప్రాంతాలలోని కారిడార్లలో నిఘా కెమెరాలను డిఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది, ప్రైవేట్ రక్షణ సిబ్బందితో డిఎస్పీ శ్రీహరి మాట్లాడుతూ ఆసుపత్రులలో రోగుల ఆరోగ్య పరిరక్షణ విధులు నిర్వర్తించే మహిళా డాక్టర్లు, వైద్య సిబ్బందికి గట్టి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఆసుపత్రివర్గాలపై ఉందన్నారు. మహిళల వార్డులు, మహిళా డాక్టర్లు, వైద్య సిబ్బంది విశ్రాంతి ప్రాంతాలలోని కారిడార్లలో నిఘా కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, వాటితోపాటు, భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. అంతకుముందు వంగాయగూడెంలోని గుడ్ సమరిటన్ కేన్సర్,జనరల్ ఆసుపత్రిని సందర్శించి, ఆసుపత్రిలో భద్రతా చర్యలను కమిటీ సభ్యులు పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది, రక్షణ సిబ్బందితో డిఎస్పీ ఆసుపత్రిలో రక్షణ చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా డాక్టర్, మహిళా వైద్య సిబ్బంది రక్షణకు తీసుకోవలసిన చర్యలను గురించి వివరించారు. ఆశ్రం ఆసుపత్రి సీఈఓ హనుమంతరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ కాంతయ్య, కమిటీ సభ్యులు డివిజినల్ పౌర సంబంధాధికారి సిహెచ్. దుర్గాప్రసాద్, డా.పద్మజా రాణి, డా. వి.శారద,డా.షేక్ హఫీజా,కలెక్టరేట్ సూపరింటెండెంట్ విజయకుమార్ రాజు, రాధాకృష్ణ, శేషుకుమార్, జిల్లా ఫైర్ ఆఫీసర్ రాధాకృష్ణ, పోలీసు సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఆశ్రం మెడికల్ కాలేజ్‌లో ఫుట్ బాల్ పోటీలు



**ఏలూరు, మేజర్ న్యూస్:** స్థానిక ఆశ్రమ మెడికల్ ఇంటర్ కోర్స్ కాలేజీలో పీజీ ద్వితీయ, తృతీయ తరగతి డాక్టర్ కోర్స్ చదువుతున్న విద్యార్థులకు ఫుట్బాల్ పోటీలను నిర్వహించారని పీఈటి శ్రీనివాస్ రాజు తెలిపారు.దీనికి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి జి.ఎస్.ఎస్ పవన్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, క్రీడాకారులను వేరువేరు టీం లుగా విభజించి,మ్యాచ్‌లను నిర్వహించారు.ఈనేపథ్యంలో గెలుపొందిన వారికి యాజమాన్యం బహుమతులను, ప్రశంస పత్రాలను అందజేస్తారన్నారు.

# ఎంఎల్ఎస్ పాయింట్‌ను తనిఖీ చేసిన ఏలూరు ఆర్డిఓ



**భీమడోలు,మేజర్ న్యూస్:** భీమడోలు మండలం పాటూరు గ్రామంలో ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్ ను బుధవారం ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లను, అందుబాటులో ఉన్న బియ్యం నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు బియ్యం సరఫరాపై ఆర్డిఓ ఆరా తీశారు. వీరి వెంట తహశీల్దారు రమాదేవి, రెవిన్యూ, సివిల్ సప్లైయి సిబ్బంది పాల్గొన్నారు.

# 23న జరిగే మున్సిపల్ వర్కర్స్ సమావేశం జయప్రదం చేయండి



ఏలూరు,మేజర్ న్యూస్ : ఈ నెల 23న జంగారెడ్డిగూడెం క్లబ్ హోల్, రాజుల కాలనీలో జరిగే ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జనరల్ బాడీ సమావేశం జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ డాంగే, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు కె.కృష్ణమాచార్యులు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే విగ్నేష్, బజంత్రీ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 123 కార్పొరేషన్, మున్సిపాలిటీ, నగర పంచాయితీల్లో 52వేలమందికి పైగా పర్మినెంట్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికులందరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా గౌరవాధ్యక్షులు కంకిపాటి బుచ్చిబాబు, సహాయ కార్యదర్శి తోర్లపాటి బాబు,పుల్లారావు,కుంచే వసంతరావు, ఏఐటీయూసీ ఏలూరు నగర కార్యదర్శి ఏ అప్పలరాజు, వై దుర్గారావు, బాలు, శ్రీనివాసరావు, డి.రవీంద్ర భాస్కరరావు, మల్లేశ్వర రావు, వై ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్లకు హెపటైటిస్ బి,సి పరీక్షలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ సంస్థ ఆద్వర్యంలో బుధవారం ట్రాన్స్ జెండర్లకు స్థానికి ఏఆర్‌టి కేంద్రము,జి.జి.హెచ్‌లో హెపిటైటిస్ బి,సి పరీక్షలు నిర్వహించి వారికి వ్యాక్సిన్ వేయడం జరిగింది.

ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా డా.నాగేశ్వర రావు,జిల్లా లెప్రసి, ఎయిడ్స్,టి. బి అధికారి పాల్గొని ట్రాన్స్ జెండర్లకు హెపిటైటిస్ వ్యాధి పై అవగాహన కల్పించి, ప్రభుత్వంఅందిచే ఉచిత అందించే హెపిటైటిస్ బి, సి పరీక్షలు,వ్యాక్సిన్ సేవలను అందుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పి. బాలాజీ, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ఏ.హరినాథరావ్, జిల్లా సూపర్వైసర్, శ్రీ శిరీష,ప్రాజెక్టు మేనేజర్,ఏ.ఆర్.టి సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల నాయకత్వ అభివృద్ధిపై శిక్షణ పొందుతున్న హెచ్‌ఎం మృతి



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి తోటపల్లి గ్రామ శివారులో గల హీల్ పాఠశాలలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు టీవీ రత్న కుమార్ బుధవారం తెల్లవారు జామున అకస్మాత్తుగా గుండెపోటు తో మరణించినట్లు ఎం ఈవో కె.సర్వేశ్వరరావుఒక ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు హీల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు పాఠశాల నాయకత్వం లక్షణాల అభివృద్ధిపై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారని,ఈ శిక్షణా కార్యక్రమానికి కృష్ణ,ఎన్టీఆర్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా నుండి దాదాపుగా 200పైగాఉపాధ్యాయులు హాజర య్యారని తెలిపారు. మరణించిన ఉపాధ్యాయులు రత్నకుమార్ పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం ఉండర్రు జిల్లా పరిషత్ పాఠశాలలో ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులుగాపనిచేయుచు న్నారని పేర్కొన్నారు.శిక్షణ పొందుతున్న ప్రధాన ఉపాధ్యాయులు అందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారని అన్నారు. అనంతరం సమగ్ర శిక్ష అదనపు స్పెషల్ ప్రాజెక్టు డైరెక్టర్ కెవి శ్రీనివాసులు రెడ్డి, సిమ్యాట్ డైరెక్టర్ మస్తానయ్య, ప్రధానోపాధ్యా యులతో, ఉపాధ్యాయుల సంఘాలతో చర్చించి శిక్షణ కార్యక్రమంలో రద్దు చేశారని, అనంతరం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్తో చర్చించి తదుపరిశిక్షణా కార్యక్రమంలో ప్రకటిస్తామని తెలియజేశారు.

# ఆశ్రం ఆసుపత్రి ఆధ్వర్యంలో 'శ్రేయస్సు'కి శ్రీకారం

**– క్యాన్సర్ రోగుల సంరక్షణకు ప్రాధాన్యత**

**: సి.ఈ.ఓ.డా.హనుమంతరావు**






**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఆశ్రం హాస్పిటల్స్,ఆధ్వర్యంలో ఓ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఆశ్రం హాస్పిటల్స్ సి.ఈ.ఓ డా.హనుమంతరావు. ఆశ్రం విద్యా సంస్థల ఛైర్మన్ డా.గోకరాజు గంగరాజు ఆదేశాల మేరకు ఆశ్రం హాస్పిటల్స్ నందు శ్రేయస్సు అను నూతన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమం ద్వారా రోగుల్లో భయాందోళనలను తొలగించి, తద్వారా పూర్తి స్థాయి వైద్య సేవలు పొందేలా చేయడం ముఖ్య ఉద్దేశమని తెలియజేసారు. నవంబర్ నెలలో పలు క్యాన్సర్ అవగాహనా దినోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ముందుగా క్యాన్సర్ రోగులకు స్వాంతనపరిచే విధంగాఈకార్యక్రమం రూపొందించడం జరిగిందని తెలియజేసారు. మనోబలానికి మించిన మందులేదు అనే విధంగా రూపొందిన ఈ కార్యక్రమంలో పలువురు క్యాన్సర్ విజేతలు పాల్గొన్నారు. అమ్మ జన్మ నిచ్చింది. ఆశ్రం పునర్జన్మనిచ్చింది అంటూ పలువురు విజేతలు వారి భావోద్వేగాలు పంచుకొన్నారు. క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడమే ప్రధానమని, ప్రాథమిక క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల ద్వారా ముందుగా గుర్తించే అవకాశం ఉన్నదని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ వైద్యనిపుణులు డా.శైలజ, డా.సింధు, డా.కన్మణ, గ్రూప్ సి.ఓ.ఓ రాజ రాజన్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి అమలుకు యంసిసి బృందాలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఉమ్మడి పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నికలు నేపధ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకోసం ప్రత్యేక అధికార బృందాలను నియమిస్తూ జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీచేశారు.మున్సిపల్, మండల స్థాయిలోఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును ఈ బృందాలు పర్యవేక్షిస్తాయన్నారు.మున్సిపల్,మండల వారీగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కోసం 22 ఎంసిసి బృందాలు, 21 స్పెషల్ వీడియో బృందాలుఏర్పాటుచేశారు.భీమడోలు, దెందులూరు, ఏలూరు రూరల్,నిడమర్రు,పెదపాడు,పెదవేగి,చింతలపూడి, ఉంగుటూరు, లింగపాలెం, వేలేరుపాడు, పోలవరం, జీలుగుమిల్లు, కామవరపుకోట, జంగారెడ్డిగూడెం అర్బన్, రూరల్, బుట్టాయిగూడెం, ద్వారకాతిరుమల, కుక్కునూరు,టి.నర్సాపురం,కొయ్యలగూడెం మండలాలతో పాటు ఏలూరు కార్పోరేషన్‌లో 2 ఎంసిసి బృందాలను ఏర్పాటు చేశారు. వీటికి అధనంగా 21 ప్రత్యేక వీడియో బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాజకీయ పార్టీలు,అభ్యర్థుల మార్గదర్శకత్వం కోసం ఎన్నికల ప్రవర్తనానియమావళి జిల్లాలో అమల్లోకి వచ్చిందని తెలిపారు.

ఎన్నికల్ సంఘం మార్గదర్శకాల ను అనుసరించి ఎంసిసి మరియు ప్రత్యేక వీడియా బృందాలు ఎప్పటికప్పుడు సంబంధిత రెవిన్యూ అధికారులకు రోజువారీ నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నరు.

# త్వరితగతిన పెండింగ్ కేసులు పరిష్కరించాలి






**– నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ ప్రతాప్ కిషోర్**

**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు,జంగారెడ్డి గూడెం, నూజివీడు, పోలవరం డిఎస్పీలు, అన్ని సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు,ఎస్ఐలతో నేర సమీక్ష సమావేశం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో నిర్వహించారు. గత నెలలో జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్‌లలో నమోదు చేసిన కేసులు వివరాలను గురించి సదరు కేసులలో దర్యాప్తు వివరాలను గురించి అధికారులను అడిగి తెలుసుకొన్నారు. కేసులలో దర్యాప్తులను త్వరితగతిన పూర్తి చేయుట కొరకు తగిన సూచనలు ఆదేశాలను అధికారులకు ఇచ్చారు.ప్రతి సోమవారం నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్స్ ద్వారా జిల్లా కేంద్రానికి రాబడిన ఫిర్యాదులపై వెంటనే విచారణ చేసి యాక్షన్ టేకెన్ రిపోర్టును కాల పరిమితి లోపుగా జిల్లా కేంద్రానికి పంపించాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో దుకాణ సముదాయాలు దేవాలయాలు అపార్ట్మెంట్లు సముదాయాల సీసీటీవీ లను ప్రతి ఒక్క పోలీసు అధికారి పర్యవేక్షించాలని ఆదేశించారు.రహదారి ప్రమాదాల నివారణకొరకురహదారి స్థితిగతులను తెలుసుకొని బ్లాక్ స్పాట్స్ వద్ద ముందుగా తగిన రక్షణ ఏర్పాట్లను వేగ నియంత్రణ కొరకు ఇసుకతో నిండిన డ్రమ్ములను రహదారులపై ఏర్పాటు చేయాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించుట కొరకు అవగాహన సదస్సులను తరచుగా నిర్వహించాలని, కారులో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ ధరించేల అవగాహనను కల్పించాలన్నారు. ఈనేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అధికారులకు దిశ దశ ఆదేశాలను ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్,ఎన్ సూర్యచంద్రరావుఏఆర్ అదనపు ఎస్పి ఎన్ఎస్ఎస్ శేఖర్,ఏలూరు డిఎస్పినూజివీడు డిఎస్పిపోలవరండిఎస్పి, జంగారెడ్డి గూడెం డిఎస్పి.జిల్లా న్యాయ సలహాదారులు గోపాలకృష్ణ సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డిఎస్‌సిని ప్రకటించాలి

**– ఆదివాసీ నిరుద్యోగులతో టీచర్ పోస్టులు భర్తీ చేయాలి**

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డి ఎస్ సి ని ప్రభుత్వం ప్రకటించి స్థానిక ఆదివాసీ నిరుద్యోగులతో టీచర్ పోస్టులు భర్తీ చేయాలని ఆదివాసి నిరుద్యోగుల సాధన కమిటీ డిమాండ్ చేసింది. స్థానిక రామ నర్సయ్య భవనంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు కారం భాస్కర్ అధ్యక్షతన బుధవారం సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆదివాసీ, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ టీడీపీ జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చాక ఆదివాసీలకు నూరుశాతం ఉద్యోగ,ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పిస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అరకు ఎన్నికల సభలో నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేయాలనీ ఆదివాసీ ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. 11 నుండి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఏజెన్సీ ప్రాంత ప్రత్యేక డి ఎస్ సి, జి ఓ నెంబర్ 3 చట్టభద్దత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ఆదివాసీ ప్రజా సంఘాలతో దశల వారీగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దర్శుల రమేష్, ఏ ఐ కె యం ఎస్ జిల్లా నాయకులు కారం రాఘవ,ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా



ఉపాధ్యక్షులు పోలోజు నాగేశ్వరావు, పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సరియం రామ్మోహన్, మాతృభాషా విద్యావాలంటీర్ సంఘం జిల్లా అధ్యక్షులు కుంజా నవీన్, కార్యదర్శి కురసం పృథ్వీ రాజు,పి డి ఎస్ యు రాష్ట్రఅధ్యక్షులు ఈ భూషణం,పి వై ఎల్ డివిజన్ సహాయ కార్యదర్శి టి బాబురావు, కట్టం నాగేశ్వరావు, మాత్ర బాషా వాలంటీర్ కె కిరణ్, పి డి ఎస్ యు జిల్లా నాయకులు ఎన్ మహర్షి తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా ధాన్యం సేకరణ

**– సమస్యలు పరిష్కరించేందుకు 7702003584 నెంబరుతో కంట్రోల్ రూమ్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో పకడ్బందీగా, పారదర్శకంగా ధాన్యం సేకరణ నిర్వహిస్తున్నామని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో పాత్రికేయులతో జెసి ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది 3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 250 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అవసరమైన సిబ్బందికి శిక్షణకూడా అందించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇంతవరకు 11 రైతు సేవాకేంద్రాల ద్వారా రూ. 1.22 కోట్ల విలువైన 610 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతు ఖాతాలో సొమ్ము జమ జరుగుతుందన్నారు. గతంలో భీమడోలు, ఉంగుటూరు, దెందులూరు, నిడమర్రు, పెదపాడు మండలాల నుంచి అధిక ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అందుకు తగిన విధంగా ప్రస్తుతం ఏర్పాట్లు చేశామన్నారు. ధాన్యం కొనుగోలులో ఏవైనా సమస్యలు ఎదురైతే పరిష్కరించేందుకు 7702003584 నెంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ధాన్యం కొనుగోలుకు ఈ సీజన్ లో 80 లక్షల గోనె సంచులు అవసరమవుతాయని అంచనా వేశామని, ఇప్పటికే 64 లక్షల 84 వేల 352 గోనె సంచులు అందుబాటులో ఉంచామన్నారు. గ్రేడ్–ఎ రకాన్ని దీపం పథకం–2కు సంబంధి ంచి జిల్లాలో ఇంతవరకు 70 వేల మంది బుకింగ్ చేసుకోగా 33 వేల మందికి సిలిండర్లు అందజేయడం జరిగిందన్నారు. ఖాళీ సిలిండర్లు అందుబాటులో లేకుండా బుకింగ్ చేయవద్దని తెలిపారు. ఏడాదికి 3 సిలిండర్లు బుక్ చేసుకొనే అవకాశం మార్చి వరకు ఉందన్నారు. వినియోగదా రులు తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలని చెప్పారు. సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి.శ్రీలక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవికరాణి పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పొందేందుకు చర్యలు వేగవంతం

**– తూ.గో. జిల్లా తీపర్రు**

**– 2,3, ఔరంగాబాద్ రీచ్‌లను నుండి పొందవచ్చు**



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లాలో ఇసుక వినియోగ దారులు సులభంగా పొందే ందుకు ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ఇసుక అందుబాటులో లేని కారణంగా తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు డివిజన్‌లో తీపర్రు–2అండ్3, ఔరంగాబాద్ ఇసుక రీచ్ ల నుండి నేరుగా గాని, ఆన్లైన్లో ఆధార్ కార్డు ద్వారా బుక్ చేసుకుని ఉచిత ఇసుకను పొందేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వినియోగదారుడు లోడింగ్ చార్జీలు, రవాణా చార్జీలు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వినియోగదారుడు ఆన్లైన్లో ఇసుకను బుక్ చేసుకున్న సందర్భంలో ఇసుక సంబంధిత వినియోదారునికి చేరక పోయిన / ఏమైనా ఇతర సందేహాలు ఉన్న వెంటనే జిల్లా కలెక్టరేట్ లోని ఇసుక ఫెసిలిటేషన్ సెంటర్ నెంబర్లకు 93914 45753, 86682 91997, 81869 39223, 95501 75144 తెలియ జేయలన్నారు.

ఇసుకను అక్రమ మార్గంలో తరలించి సొమ్ము చేసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేరుగాగాని ఆన్లైన్లో గాని పొందే సందర్భంలో మధ్యవర్తులను ఆశ్రయించవద్దని, వినియోగదారుడు మాత్రమే నేరుగాగాని, ఆన్లైన్లోగాని ఇసుకను పొందాలని తెలిపారు. పెండ్యాల నుండి ఇసుకను పొందేందుకు కూడా అవకాశం ఉందని, పెండ్యాల కు దగ్గరగా ఉన్నవారు ట్రాక్టర్లు ద్వారా ఇసుకను పొందవచ్చని కలెక్టర్ సూచించారు.